మాన్వాడ శ్రీ రాజరాజేశ్వర జలాశయం

## ఎస్సారార్‌లో 25.40 టీఎంసీలు

బోయినపల్లి, సెప్టెంబర్ 14: మండలంలోని మాన్వాడ శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో శనివారం 25.40 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు జలాశయం ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఎస్ఆర్ఎస్పీ నుంచి వరద కాల్వ ద్వారా 14830 క్యూసెక్‌ల నీళ్లు రాగా, దిగువకు 6550 క్యూసెక్‌ల నీటిని వదలినట్లు వారు తెలిపారు. జలాశయం సామర్థ్యం 27.54 టీఎంసీలకు గానూ 25.40 టీఎంసీల నిల్వ ఉన్నట్లు వారు తెలిపారు. జలాశయానికి ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్లు తెలిపారు.

### విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 14: సిరిసిల్ల పట్టణంలోని 33కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు పనుల కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సెస్ ఏఈ మధుకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

# తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయాలి

**కలెక్టర్ సందీప్‌కుమార్**

గంభీరావుపేట, సెప్టెంబర్ 14 : మండలంలోని గంభీరావుపేట–లింగన్నపేట వాగుపై తెగిన రోడ్డును వారం రోజుల్లో మరమ్మతు చేసి, రవాణా సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ఆదేశించారు. వాగుపై తెగిన మట్టి రోడ్డును శనివారం ఆయన పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కొట్టుకపోవడంతో ఆయా గ్రామాల మధ్య 15 రోజులుగా రవాణా వ్యవస్థ నిలిచిపోయింది. కాగా, వారం రోజుల్లో తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని నమాజ్ చెరువుకు ఎగువ నుంచి వచ్చే వరద నీటి కాల్వకు అడ్డంగా ఉన్న ఉన్న పైపులు, బండ రాళ్లను తొలగించాలని ఆయకట్టు రైతులు కలెక్టర్‌ను కోరడంతో వారు వెంటనే సందర్శించి మూడు రోజుల్లో సమస్య పరిష్కరించాలని ఇరిగేషన్ డీఈను ఆదేశించారు. అంతకు ముందు లింగన్నపేట ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పలు సూచనలు చేశారు. వారితో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, మండల అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాండ్లు, నేతలు మూల రాంచంద్రారెడ్డి, శనిగరం శంకర్, అక్కపల్లి బాలయ్య, రైతులు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

లింగన్నపేట మానేరు వాగు వంతెనను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ

### బ్రెయిన్ ఫీవర్‌తో బాలిక మృతి

నక్షత్ర హాసిని(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 14 : హుస్నాబాద్‌కు చెందిన మైదం శెట్టి మల్లికార్జున్–స్రవంతి దంపతుల కూతురు నక్షత్ర హాసిని బ్రెయిన్ ఫీవర్‌తో హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లికార్జున్ అల్మాస్‌పూర్‌లోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, గురువారం తన కూతురు నక్షత్ర హాసినికి జ్వరం రావడంతో పాఠశాల నుంచి ఇంటికి చేరుకోగా మండల కేంద్రంలోని ఓ ఆర్ఎంపీ వద్ద చికిత్స తీసుకున్నది. మల్లికార్జున్ పాఠశాల నుంచి వచ్చే సరికి అలాగే జ్వరం ఉండడంతో మరోసారి అదే ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లినప్పటికీ తగ్గక పోవడంతో చికిత్స కోసం హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే బ్రెయిన్‌ఫీవర్‌తో కోమాలోకి వెళ్లిన బాలిక చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు.

### స్పెషల్ బ్రాంచి నూతన సీఐగా శ్రీనివాస్

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 14 : రాజన్న సిరిసిల్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐగా శ్రీనివాస్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

### అభ్యంతరాలుంటే చెప్పాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 14 : మండల కేంద్రంలోని ఓటర్ జాబితాను సిద్ధం చేసి పంచాయతీ ఆవరణలో డిస్‌ప్లే చేశామని ఓటర్లు ఏమైనా అభ్యంతరాలుంటే చెప్పాలని కార్యదర్శి ప్రవీణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 21 వరకు తమకు తెలపాలన్నారు.

### నలుగురిపై కేసు నమోదు

వేములవాడ, సెప్టెంబర్ 14 : అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకొని బెదిరింపులకు పాల్పడిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని సాయినగర్‌కు చెందిన మెండ శంకరవ్వ తనకు డబ్బులు అవసరం ఉండగా, చెక్కపల్లి రోడ్డులోని 60 గుంటల వ్యవసాయ భూమిలో ఒక గుంటను పోగుల శ్రీనివాస్‌కు విక్రయించగా, అతను ఒక గుంట కాకుండా 60 గుంటలు భూమిని తన పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని ముత్యాల రమేశ్‌కు విక్రయించాడు. దీంతో శంకరవ్వ కోర్టులో కేసు వేయగా, అది తెలుసుకొని కడారి తిరుపతి, పోగుల శ్రీనివాస్, ముత్యాల రమేశ్, కడారి మహేందర్ నీకు భూమి ఎక్కడిదని బెదరించి చంపుతానని బెదిరించగా, ఆమె వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోగుల శ్రీనివాస్, ముత్యాల రమేశ్, కడారి తిరుపతి, కడారి మహేందర్‌పై కేసు నమోదు చేసి, కడారి తిరుపతిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

### బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా

కోనరావుపేట, సెప్టెంబర్ 14: నాటుసారా విక్రయిస్తూ బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జరిమానా విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మరిమడ్ల గ్రామానికి చెందిన సకినాల భూమయ్య నాటు సారా తరలిస్తూ గతేడాదిలో పట్టుబడ్డాడు. ఈక్రమంలో అతడిని కోనరావుపేట తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు ఎదుట బైండోవర్ చేయగా, తిరిగి ఇటీవల నాటుసారా విక్రయిస్తూ పట్టుబడినట్లు తెలిపారు. దీంతో నిందితుడికి రూ.25వేల జరిమానా విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

### రైతులకు, వ్యాపారులకు వసతి కల్పించాలి

వేములవాడ, సెప్టెంబర్ 14 : రైతులకు, వ్యాపారులకు కనీస వసతులు కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కడారి రాములు కోరారు. శనివారం ఆయన మార్కెట్‌ను సందరించిన అనంతరం మాట్లాడుతూ ఇతర గ్రామాల నుంచి వచ్చే రైతులకు కూడా ఎలాంటి వసతి సౌకర్యాలు లేవని కనీసం మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు వ్యాపారులకు కూరగాయాల మార్కెట్లో కనీస వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అజ్జు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

వీర్నపలి/చందుర్తి/బోయినపలి/రుద్రంగి, సెప్టెంబర్ 14 : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత అన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రుద్రంగి మండలకేంద్రంలోని పంచాయతీ ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు, తల్లులకు అందిస్తున్న పోషకాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ దేవలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మిప్రసన్న, గంగాధర్, ఏఎన్ఎంలు విజయ, రాజేశ్వరి,లావణ్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయలతో పాటు ఆశ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. బోయినపల్లి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు, బాలికలకు రక్త పరీక్షలు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో రక్త పరీక్షలు చేసినట్లు వైద్య అధికారులు తెలిపారు. బోయినపల్లి, దేశాయిపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో రక్త పరీక్షలు చేశారు. మెడికల్ ఆఫీసర్ రేణుక, ప్రాజెక్టు ఆఫీసర్ సౌందర్య, సూపర్‌వైజర్ నిర్మల, కార్యకర్తలు రజిత, భవాని, ఆశ వర్కర్లు ఉన్నారు. చందుర్తి పోషకాహార వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్, ఆధ్వర్యంలో శనివారం చందుర్తి మండల కేంద్రం తో పాటు రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య పోషకాహార వారోత్సవాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు, మాత్రల పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, సీహెచ్‌వో శశికళ, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, అనసూయ ఉన్నారు. వీర్నపల్లి మండలకేంద్రంలో చిన్నారులకు, కిశోర బాలికలకు రక్త పరీక్షలు చేశారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిణి సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఇక్కడ ఎంఎల్‌పీహెచ్ చైతన్య, ఏఎన్ఎం సుజాత, కీర్తి, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, వినయకుమారి, నాగరాణి, ఆశ కార్యకర్తలు స్వర్ణ, చంద్రళ ఉన్నారు.

రుద్రంగి: వైద్య పరీక్షలు చేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

# ఘనంగా హిందీ భాషా దినోత్సవం

రుద్రంగి, సెప్టెంబర్ 14: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయులు హిందీ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు హిందీ ఉపాధ్యాయులు హిందీ భాష యొక్క ప్రాముఖ్యత వివరించి, వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. దేశంలో దాదాపు 43 శాతం మంది ప్రజలు వారి మాతృభాష హిందీగా ఉపయోగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేశ్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేములవాడ టౌన్: హిందీ భాష దినోత్సవం సందర్భంగా హిందీ పండితుడిగా పనిచేస్తున్న తీగల సత్యనారాయణగౌడ్‌ను జిల్లా గౌడ అఫీషియల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిప్పాపురం రేణుకా ఆలయం వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాజసం ఉట్టిపడే భాష హిందీ భాష అని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ భాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్‌గౌడ్, కైరి లింగయ్య, పరుశురాం, శ్రీనివాస్‌గౌడ్, నాగుల శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

హిందీ పండితుడిని సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

## వేములవాడలో రైస్‌మిల్లు సీజ్

వేములవాడ, సెప్టెంబర్ 14 : వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి రైస్ మిల్లును శనివారం సీజ్ చేసినట్లు జి ల్లా పౌరసరఫరాల అధికారి వసంత లక్ష్మి తెలిపారు. పీడీఎస్ రైస్‌ను కొనుగోలు చేస్తున్నారని ఫిర్యాదుల మేరకు తనిఖీలు చేశామన్నారు. అయితే పీడీఎస్ రైస్ ఎక్కడా కనిపించకపోయిన్నప్పటికీ నమూనాలు సేకరించి జిల్లా అధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. దీనిలో భాగంగా రైస్ మిల్ తాత్కాలికంగా సీజ్ చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైస్ మిల్లు పత్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా పౌరసరఫరాల అధికారి వసంతలక్ష్మి

### ఘనంగా ఓజోన్ డే

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 14 : మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిరోడ్డులోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, బోటనీ, కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ఓజోన్ డేను నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ ఓజోన్ పొర క్షీణత, పరిణామం, పరిరక్షణ అనే అంశాలపై పోస్టర్లు, నమూనాలు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల చేత కళాశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నిర్మల, అర్పిత, అనూష, దీప్తి, అయేషా ఫాతిమా, ఎన్ఎస్ఎస్ ప్రోగమ్ ఆఫీసర్ స్వప్న, జీ స్వప్న పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చందుర్తి,సెప్టెంబర్ 14 : సీతారాం ఏచూరి మరణం పార్టీకి, దేశానికి తీరని లోటని సీపీఐ ఎం మండల శాఖ అధ్యక్షుడు మల్యాల నర్సయ్య అన్నారు. శనివారం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి సంతాపం తెలిపి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు వంకమల్ల రఘుపతి, కొమ్ము చరణ్, నరేశ్, ఈదుల మల్లేశం, ప్రశాంత్, కన్నంరాజు, మునిగంటి అంజయ్య ఉన్నారు.

ప్రసాదాన్ని అందజేస్తున్న ఆలయ సిబ్బంది

### రాజన్నను దర్శించుకున్న కమిషనర్..

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 14 : వేములవాడ రాజరాజేశ్వరస్వామివారిని శనివారం తెలంగాణస్టేట్ కన్స్యూమర్ డిస్పూట్స్ రెడ్రెస్సల్ కమిషనర్ శ్రీమతి మీనా రామనాథన్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పర్యవేక్షకుడు నర్సయ్య స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

### ఎన్నారై రాములుకు సన్మానం

చందుర్తి,సెప్టెంబర్ 14: మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతే రాములు ముదిరాజ్‌ను శనివారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మోతే రాములు ముదిరాజ్ సొంతూరుపై మమకారంతో సుమారు మూడు లక్షల 50 వేల వ్యయంతో గ్రామానికి వైకుంఠ రథం, గతంలో బాడీ ఫ్రీజర్ జ్యోతిరావు పూలే విగ్రహాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. గ్రామంలో సమస్యలపై స్పందిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇక్కడ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేశ్, నాయకులు అంబాల శ్రీకాంత్, చిర్రం తిరుపతి, రాకేశ్ కార్యకర్తలు ఉన్నారు.


రాములును సన్మానిస్తున్న శ్రీనివాస్

### రాజన్న ఆలయంలో లక్ష్మీగణపతి హోమం

గణపతి హోమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

వేములవాడ టౌన్ , సెప్టెంబర్ 14 : గణపతి నవరాత్రోత్సవాల్లో సందర్భంగా శనివారం ఏకాదశి పర్వదినం రోజు ఆలయ అర్చకులు మహాపూజ, గణపతి హోమం నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో కొలువుదీరిన గణనాథుడి వద్ద లక్ష్మీగణపతి హోమాన్ని ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యుడు నమిలకొండ ఉమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

**నేడు గణనాథుని నిమజ్జనం**

వేములవాడ రాజన్న ఆలయంలో తొమ్మిదిరోజులు విశేష పూజలు అందుకున్న గణనాథుడిని ఆదివారం రాజన్న ఆలయంలో ఆలయ అర్చకుల వేదమంత్రాలమధ్య పురవీధులగుండా ఊరేగించిన అనంతరం ధర్మగుండంలో రాత్రి నిమజ్జనం చేయనున్నట్లు ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు

### గణేశ్ మండపాల్లో మాజీ ఎమ్మెల్యే పూజలు

బోయినపల్లి, సెప్టెంబర్ 14 : బోయినపల్లితో పాటు మరో కొన్ని గ్రామాల్లోని గణేశుని మండపాలకు శనివారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు వెంట ఉండి పూజలు చేయించగా పండితులు ఆశీర్వదించారు. మాజీ సర్పంచ్ రమేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# గూడూరి సీతారాం పురస్కారం ప్రదానం

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 14: మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సినారె గ్రంథాలయంలో గూడూరి సీతారం కథా పురస్కారం–2023 ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోర్ బంజారా సాకి పుస్తక రచయిత్రి ఆచార్య సూర్య ధనుంజయ్‌తో పాటు 'మాలేంబాళ వాటిక కథలు' పుస్తక రచయిత పిన్నంశెట్టి కిషన్‌కు ముఖ్యఅతిథి దాశరథి పురస్కార గ్రహిత జూకంటి జగన్నాథం పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అట్టడుగు వర్గాల ప్రజల జీవితాలను సమాజానికి తమ రచనల ద్వారా తెలియజేశారన్నారు. ఇక్కడ టీవీ నారాయణ, పురస్కార ప్రదాత గూడూరి వేణు, మాజీ టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, కేంద్రసాహిత్య అకాడమి పురస్కార గ్రహిత, బాలసాహితీవేత్త పత్తిపాక మోహన్, ఎలగొండ రవి, ఆడెపు లక్ష్మణ్ ఉన్నారు.

పురస్కారాలు అందజేస్తున్న జూకంటి జగన్నాథం

### గార్డెన్ మధ్యలో అంబేద్కర్ విగ్రహాన్ని నిలపాలి

మాట్లాడుతున్న అంబేద్కర్ సంఘం నాయకులు

వేములవాడ, సెప్టెంబర్ 14 : అంబేద్కర్ కూడలి సుందరీకరణలో భాగంగా విగ్రహాన్ని కూడా మధ్యలోనే నిలపాలని అంబేద్కర్ సంఘం నాయకులు శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంక్షన్ సుందరీకరణలో భాగంగా పార్కున్‌ను విగ్రహాన్ని వేరు చేసినట్లుగా కనిపిస్తుందన్నారు. పార్కు మధ్యలోనే అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, రేగుల సంతోష్ బాబు, అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు దుమ్ము ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు గుండా థామస్, నాయకులు సంటి మహేశ్, శ్రీధర్, దుబ్బల ప్రవీణ్, మనోజ్, కమలాకర్, కరుణాకర్, రమేశ్, తిరుపతి తదితరులు ఉన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలి

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 14: భక్తి శ్రద్ధలతో గణేశ్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని తంగళ్లపల్లి ఎస్ఐ సుధాకర్ సూచించారు. ఈ మేరకు తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఓల్డ్ అడ్డ మిత్రుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తులకు అన్నదానం చేశారు. మాజీ ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు.

మాజీ ఎంపీపీ మానస, ఎస్ఐ సుధాకర్, నేతలను సన్మానిస్తున్న సభ్యులు

### వైద్య సేవలందుకోవాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 14 : సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందించే అన్ని రకాల సేవలను రోగులు పొందవచ్చని సీఎచ్‌సీ సూపరింటెండెంట్ ఈ బాబు తెలిపారు. శనివారం ఎముకల వ్యాధి నిపుణులో పలువురు రోగులకు వైద్య చికిత్సలందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సివిర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా రెండో శనివారం ప్రత్యేక వైద్య నిపుణులు వస్తారని సదరు సమాచారం ముందుగా అందిస్తామని వైద్యుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

### మాజీ ఎమ్మెల్యేకు నివాళి

బోయినపల్లి, సెప్టెంబర్ 14: బోయినపల్లి మండలం మాన్వాడకు చెందిన మాజీ ఎమ్మెల్యే జోగినపల్లి ఆనందరావు స్థూపం వద్ద సీపీఐ నాయకులు నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా సిరిసిల్ల మొట్ట మొదటి ఎమ్మెల్యే మాన్వాడ గ్రామానికి చెందిన జోగినపల్లి ఆనందరావు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమర వీరుడి సేవలు తెలంగాణ ప్రజలు మరువ లేనివని సీపీఐ నాయకులు చెప్పారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, మంద సుదర్శన్, కడారి రాములు, భూంరెడ్డి, రాజేందర్, రామిరెడ్డి, రాజేందర్, రమేశ్, బాలరాజు ఉన్నారు.

### ఉపాధ్యాయుడికి సన్మానం

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 14 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ ఎల్లమ్మ ఆలయం వద్ద హిందీ భాష దినోత్సవం సందర్భంగా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హిందీ ఉపాధ్యాయుడిని సన్మానించిన్నట్లు గోపా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విక్కుర్తి లక్ష్మీనారయణ మాట్లాడుతూ హిందీ భాష దినోత్సవం సందర్భంగా శాత్రాజుపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తీగల సత్యనారాయణ గౌడ్‌ను ఘనంగా సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో గోపా మండలాధ్యక్షుడు దూలం సంపత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కైరి లింగయ్య, పర్శరాంగౌడ్, శ్రీనివాస్, సంపత్, శ్రీనివాస్, వినీత్, చిరంజీవి, రామకృష్ణ పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ చేసుకోవాలి

- పేదలకు సీఎంఆర్ఎఫ్ అండ
- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 14 : ఇన్సూరెన్స్ తమ కుటుంబాలను బతికిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీ దారుడిగా ఉండి రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి కుటుంబానికి రూ . 24 లక్షల చెక్కుతో పాటు 10 ఏండ్ల పాటు పాలసీ దారుడి భార్య మంగవ్వకు నెలకు రూ. 6 వేల పింఛన్ ఇవ్వడం ద్వారా వారి కుటుంబానికి ఈ ఇన్సూరెన్స్ అండగా నిలిచిందన్నారు. ప్రతి కుటుంబంలో తమ కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉండడానికి ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ తీసుకోవడం మంచిదన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకు గాను 57 మంది బాధితులకు రూ . 1,17,7500 విలువైన చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపెల్లి రాఘవ రెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య, నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి, వినయ్, ప్రసాద్, శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం సురేశ్, డీఎం సతీష్, మేనేజర్ శనిగరపు అనిల్‌తో పాటు సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వేములవాడ, సెప్టెంబర్ 14 : హైదరబాద్‌లోని కోఠి మహిళా కళాశాలను చాకలి ఐలమ్మ యూనివర్శిటీగా నామకరణం చేయడానికి స్వాగతిస్తూ శనివారం వేములవాడ పట్టణంలో సీఎం చిత్రపటానికి రజక సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దేవయ్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పేరిట యూనివర్శిటీకి నామకరణం చేయడానికి స్వాగతిస్తున్నామని తెలిపారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రజక సంఘం నాయకులు మొగిలి అంజయ్య, లింగంపల్లి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు సంఘస్వామి, చిలుక రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ వనపర్తి దేవరాజు, కాసర్ల శ్రీనివాస్, సింగరయ్య, రాజేశం, శంకరయ్య, మోహన్, హన్‌మాండ్లు, రాజేశం, రవి, తిరుపతి, రాజేశం, స్వామి, మహేశ్, నరేశ్ పాల్గొన్నారు. .62 ఎస్ఆర్సీ 14 : సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

### సామూహిక కుంకుమార్చన

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 14 : మండల కేంద్రంలోని పలు వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా సామూహిక కుంకుమార్చణ ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

### మనస్థాపంతో ఒకరి ఆత్మహత్య

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 14 : తంగళ్లపల్లి మండలం పాపయ్యపల్లెలో బుర్ర అంజయ్యగౌడ్ (53) పనిలేక మద్యంకు బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అంజయ్యగౌడ్‌కు చెందిన వ్యవసాయ భూమి రైల్వేలైన్‌లో పోగా, 35 గుంటల భూమి మిగిలింది. దీంతో మనస్థాపంతో శనివారం ఇంటి ముందు ఉన్న బర్ల కొట్టంలో పురుగుల మందు తాడి పడిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు దవాఖాను తరలించారు. అప్పటికే అంజయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపడంతో బోరున విలపించారు. మృతుడికి ఇద్దరు కొడుకులు, కూతురు ఉంది. కొడుకు శ్రీధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.